



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...


94949 23460






# హెల్త్ హబ్‌గా వరంగల్

- విద్య, వైద్యానికి మొదటి ప్రధాన్యత...
- 30 కోట్లతో కాన్సర్ ట్రామ సెంటర్ ఏర్పాటు
- 183 కోట్లతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల ప్రారంభం
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా...




**తరంగాలు ప్రతినిధి/వరంగల్** :అత్యవసర సమయాల్లో హైదరాబాద్ వెళ్లనవసరం లేకుండా వరంగల్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని,వరంగల్ ను హెల్త్ హబ్ గా మారుస్తామనిరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొనాగురువారం వరంగల్ జిల్లా లో 183 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగాకళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ క్యాంటీన్ ను మంత్రులు ప్రారంభించి, తయారుచేసిన వివిధ రకాల చిరుతిండ్ల రుచులు చూసారు.కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు.రూ 2 కోట్ల విలువైన బ్యాంకు లింకేజి చెక్కును మంత్రులు15 స్వయం సహాయక సంఘాలకు అందజేశారు. నర్సంపేట మండలంలోని రాజుపేట లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్డిఎఫ్ నిధుల కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బంజారా భవన్ నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర నరసింహ, కొండ సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు శంకుస్థాపన చేశారు.నర్సంపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే 600 కే ఎల్ ఈ ఎల్ ఎస్ ఆర్ నిర్మాణం మరియు అంతర్గత పైప్ లైన్లు పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగానర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఏ ప్రభుత్వానికైనా ఎ౦౦ద్ టి ప్రాధాన్యంగా విద్య, వైద్యం అయి ఉండాలి. అవి అమలుపరిచే దిశగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నర్సంపేట వైద్య కళాశాల ఆసుపత్రిని 183 కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రారంభించుకుంటున్నాం.




2


## ఆరోపణలను నిరూపించాలి

మీరే సమయం తేదీ నిర్ణయించండి...

లేదంటే మీ ఎర్రబెల్లి పాలకుర్తి చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలి...

తెలంగాణ నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్...

**తరంగాలు ప్రతినిధి /దేవరుప్పుల:** దేవరుప్పుల బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వ్యక్తిగత పి.ఏ లపై చేసిన కిడ్నాప్, అక్రమ వసూళ్ల ఆరోపణ లపై ఆధారాలను తీసుకువచ్చి దేవరుప్పుల లేదా నియోజకవర్గ కేంద్రామైన పాలకుర్తి చౌరస్తాలో ప్రదర్శించాలని మీరే సమయం తేదీ నిర్ణయించాలని లేదంటే మీ ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలి అని తెలంగాణ నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. పాలకుర్తి లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంచితనం ముసుగులో చేసిన మోసాలు,అక్రమాలు, దౌర్జన్యాలు ఒక డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించబోతున్నా మని, తన కోసం జీవితాలను త్యాగం చేస్తూ పనిచేసిన వారిపై నిందలు మోపడం దయాకర్



రావుకు అలవాటు అని, అన్నదమ్ముల మధ్య, తన కింద క్యాడర్ కు ఒకరిపై ఒకరిని ఎగేస్తూ కేసుల వరకు వెళ్లేలా చేసి ఆనందిస్తాడని అన్నారు.ప్రజా సేవకై వచ్చిన మహిళ ఎమ్మెల్యే హనూమండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ హనూమండ్ల ఝాన్సీ రెడ్డి లపై సాక్ష్యాలు లేకుండ నిరాధార ఆరోపణలు చేయిస్తున్న మాజీ మంత్రి పై ప్రజలు కోపంగా ఉన్నారని, ప్రజలే దొరను పర్వతగిరి కి తరమికొడతారని అన్నారు"ఎర్రబెల్లి విశ్వరూపం డాక్యుమెంటరీ త్వరలో రానుందని తెలిపారు

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు అభినందనలు తెలిపిన మంత్రి సీతక్క

**తరంగాలు ప్రతినిధి: హైదరాబాద్** :హైదరాబాద్ రవీంద్ర భారతి లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఒదిగి ఎదిగిన నేత మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు.సామాన్య కార్యకర్తలకు అత్యున్నత పదవులు కాంగ్రెస్ లోనే సాధ్యపడతాయన్నారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని,అట్టడుగు వర్గాల




నుండి ఎదిగిన వారు మరింత కష్టపడి పదవులకు వన్నె తేవాలన్నారు.ఈ రోజుల్లో ఈ స్థాయికి రావడం చాలా కష్టం అని అన్నారు.రేవంత్ రెడ్డి పీసీసీ గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి కి అన్ని తానై మహేష్ గౌడ్ పని చేశారని గుర్తుచేశారు.మహేష్ గౌడ్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు

